

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కనకమామిడిలో ఉచిత టీకాలు

**మొయినాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త** : పీపిఆర్ వ్యాధి నివారణకు పిపిఆర్ టీకాలను ఉచ్చితంగా వేసినట్లు, డా దేవి రెడ్డి తెలిపారు, శనివారం మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలో ఉచ్చితంగా గోర్రెలకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు, పిపిఆర్ ఉచ్చిత నివారణ టీకాల కార్యాక్రమం వచ్చేనెల 10వ తేది వరకు జరుగుతుందన్నారు, వైరెస్‌లు వస్తున్నాయని, ఈ వ్యాధి ఒక జీవం నుంచి మరోక జీవానికి వ్యాప్తి చెందుతుంది, వ్యాధి సోకిన జీవలలో జవ్వరం, దగ్గు, నోటిలో పుండ్లు పడి పలుచగా నల్లగా మారుతాఆయని, మేత తినలేక జీవాలు బలహీనపడి మరణిస్తాయని, గుర్తుచేశారు, చూడి గోర్రెలు ఈడ్చుకపోవచ్చు, కావున ఈ వ్యాధి తీవ్రతను అరికట్టడానికి 4 నెలలు పైబడిన జీవాలకు అన్నిటికి కూడ పిపిఆర్ టీకాలు ఇప్పించుకోవాల్సిందిగా ఈ ఉచ్చిత టీకా కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరి డా. దేవిరెడ్డి తెలిపారు,ఈ కార్యాక్రమంలో వెటర్నిరీ స్టాఫ్, లక్ష్మి, శ్రీనివాస్, పాల్గొన్నారు,

## వినాయకుడికి పూజలు చేసిన అదనపు కలెక్టర్‌లు

**వికారాబాద్,ఆగష్టు 30, ప్రభాతవార్త ః**
గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాల ు స్వీకరించారు. ఆదివారం కలెక్టరేట్ గణేశుడి నిమజ్జనం చేయుచున్న సందర్భంగా గతమూడు రోజులుగా అన్నదాన కార్యక్రమంనిర్వహించారఈసందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాల ు ఉద్యోగులకు వడ్డించారు.



భోజనాలు వడ్డిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

## బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

### ..మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి



**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త**
పొన్నాల్ గ్రామానికి చెందిన రాగిరి బాలనర్సింహ్మాకు వైద్యసేవలు,ఖర్చుల కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం 42,500రూపాయలు మంజూరు కావటంతో ఆ చెక్కును బాధితునికి మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి అందజేశారు. మూడుచింతపల్లి మున్సిపాల్టీ పరిధిలోని పొన్నాల్ గ్రామానికి చెందిన రాగిరి బాలనర్సింహ్మా అనారోగ్యంతో ఉండి హాస్పిటల్‌లో చికిత్సలు పొందటంతో ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో చెక్కును అందజేశారు. పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలాంటిదని బి.జైపాల్‌రెడ్డి అన్నారు. పేదలు అనారోగ్యంతో ఉండి హాస్పిటల్‌లో ఖర్చుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. మండల కాంగ్రెస్ వర్కింగ్‌ప్రసిడెంట్, మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్,పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతపై సస్పెన్షన్ వేటు

### ..కలెక్టర్ ఆదేశాలతో..ఉత్తర్వులు జారీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని అల్వాల్ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్వేతపై సస్పెన్షన్ వేటు పడింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26న అల్వాల్ ఆరోగ్యకేంద్రంను కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. అయితే సెలవు తీసుకోకుండానే డాక్టర్ శ్వేత విధులకు గౌర్హాజరు అయినట్లు తేలింది.ఎలాంటి లీవ్ లెటర్ లేకుండ విధులకు గైర్హాజరు కావటంతో కలెక్టర్ ఆదేశాలతో ఆమెను సస్పెన్షన్ చేస్తూ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవటంతో సిబ్బందితో ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతపై సమగ్ర నివేధిక ఇవ్వాలని కలెక్టర్ డిఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించటంతో నివేధిక అందిన వెంటనే కలెక్టర్ ఆదేశాల మేరకు ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక ఆమె స్థానంలో అల్వాల్ ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ శ్రీకాంత్‌ను నియమించారు.

## డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శోభారాణి పదవీవిరమణ



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శోభారాణి పదవీవిరమణ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి సన్మానించి అభినందించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మల్కాజ్‌గిరి డివిజన్ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గోపిరెడ్డి శోభారాణి పదవీ విరమణ చేయటంతో ఆమెను డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఆమె పదవీ విరమణ సభ, సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ ఉమాగౌరితో పాటు ఆరోగ్య,వైద్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శోభారాణిని ఘనంగా సన్మానించారు. డాక్టర్ శోభారాణి దంపతులను మార్యాదపూర్వకంగా పదవీ విరమణతో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. డాక్టర్ శోభారాణి సుమారు 25సంవత్సరాల పాటు వైద్య,ఆరోగ్యశాఖలో వివిధ హోదాల్లో పనిచేసి ప్రజలకు సేవలు అందించారని పలువురు కొనియాడుతూ ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సత్యవతి, జిల్లా అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తోల్కట్ట గ్రామానికి రోడ్డు ప్రారంభం

**మొయినాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త :** మా గ్రామానికి నూతనంగా బీటి రోడ్డు వేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేకంగా తోల్కట్ట గ్రామ మాజి సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞాతలు తెలిపారు, శుక్రవారం మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామానికి రోడ్డు గోతులు ఏర్పడి గ్రామస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ప్రయాణికుల పడుతున్న ఇబ్బందులను చూసి ప్రభుత్వం మా గ్రామానికి 2కోట్ల, 20 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించడంతో గ్రామస్తులంత ప్రభుత్వం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలోనేనుసర్పంచ్‌గాఉన్నప్పుడు ఎన్నోవిధాల ఈ రోడ్డు కోసం ప్రయత్నించానని ఎమ్ఎల్సీ ప్రభాకర్‌సహాయంతో1.20లక్షలు సాంక్షన్ కావడం జరిగిందని, అప్పుడు కాంట్రక్టర్‌లుఎవరు రోడ్డు పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో నిధులు తిరిగి వెనక్కితీసుకోవడం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా రోడ్డు నిర్మాణానికి గతంలో కంటే ఇంకా ఒక కోటి రూపాయలను కలిపి 2 కోట్ల20లక్షలతోనూతనంగాబెడ్జేట్‌నుకేటాయించి,రోడ్డుపనులు ప్రారంభించేందుకుప్రజలప్రభుత్వానికిచేవెళ్లశాసనసభ్యుడికి,ఇన్‌చార్జ్‌మినిస్టర్ శ్రీధర్‌బాబుకు,ప్రత్యేకంగాదన్యవాధాలుతెలిపారు.గ్రామపెద్దలు,అన్వర్, మహిబూబ్,జాఫర్,మల్లయ్య,స్వామి,వడ్లవెంకటచారి,ఎండి.నయూమ్, పాల్గొన్నారు,

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే చెప్పండి!

**కొందర్గు, ఆగస్టు 30. (ప్రభాతవార్త):** ముసైదా ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే రెండు రోజుల్లో తెలుపలని ఎంపీడీవో లక్ష్మి అనురాధ కోరారు. శనివారం నాడు స్థానిక మండల పరిషద్ మీటింగ్ హాల్ లో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. అలాగే మరణించిన వారి పేర్లు ఎందుకు తొలగించడం లేదని కొందరు ప్రశ్నించారు.ఈసమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ రాకేష్, మండల పంచాయతీ అధికారి విజయ కుమార్‌పాల్, వివిధ పార్టీల నాయకులు కృష్ణారెడ్డి, బుడ్డోలు మల్లేష్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, ఆవుల పర్వతాలు, చిట్టెం లక్ష్మీ మ్రకాంత్ రెడ్డి, బలవంత రెడ్డి, బోయ అశోక్, శ్రీధర్ రెడ్డి, ఏదిరా రామకృష్ణ,, రెడ్డి నర్సింలు,కాశమల్లేష్,నర్సిములుగౌడ్,దర్గారాంచందర్,రాయికంటి గోపాల్, దప్పురవీందర్,సీనియర్‌జర్నలిస్ట్ కందుకములు కృష్ణయ్యగౌడ్ పాలుగోన్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 30, ప్రభాతవార్త ః** అంకిత భావంతో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు ప నుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్‌లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు ప నులు పూర్తి చేయాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, ప నులు వేగవంతం కాకపోవడం గల కారణాల ు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు ప నులతో పాటు పెయింటింగ్ ప నులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతుల ు ఎప్పటికప్పుడు పరిశీలించి తద ుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### భూ సర్వేపై ఖచ్చతమైన శిక్షణను పొందాలి -జిల్లాఅదనపుకలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త ః భూ సర్వే ప్రక్రియ ను సక్రమంగా చేపట్టేందుకు ఖచ్చితమైన అవగాహనకై శిక్షణ ను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.శనివారం మద్గుల్‌చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో ఆగష్టు 18 నుండి రెండవ విడత 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అ నుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవికత ను పరిశీలించి సర్వే నివేదిక ు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితమైన శిక్షణ ు పొందాలని ఆయన తెలిపారు.రెండవ విడతలో వికారాబాద్ జిల్లాలో 107 మంది లైసెన్స్ సర్వేయర్లకు భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు గాను లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా శిక్షణ పొందాలని ఆయన సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూముల ు కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మంగీలాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాంరెడ్డి, డివిజన్ సర్వేయర్లు పాల్గొన్నారు.





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నీటి శుద్ధి కేంద్రాలు



మండల కేద్రంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధికేంద్రం

### నీటి శుద్ధిలో నాణ్యత ప్రమాణాలు సంగతి దైవాదీనం

నవాబుపేట ఆగస్టు 30,ప్రభాతవార్త : రక్షిత మంచినీటి కోసం ప్రజల్లో మంచి అవగాహన ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజలు శుద్ధిచేసిన నీటిని త్రాగటానికి ఇష్టపడుతున్నారు.
ఈ అవసరాన్ని అసరాగా తీసుకుని గ్రామాల్లో నీటి శుద్ధి కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇష్టారాజ్యంగా నీటిని శుద్ధిచేస్తూ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. నీటిలో ఏలాంటి ప్రయోజిత గుణాలు ఉండాలి, వాటి మోతాదు ఎంత ఉండాలనే విషయాలపై నిత్యం సేవిస్తున్న చాలా మందికీ అవగాహన లేదనని చెప్పవచ్చు. ఎందుకంటే వారు రుచికరమైనా విషయాన్ని పరిగణలోకి తీసుకుని ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాల నుండి సరఫరా చేస్తున్న నీటిని తాగుతున్నారు. అన్నిరకాల ప్రవయోజనాన్ని కలుగజేసే మిషన్ భగీరథ నీటిని కాకుండా ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాల నీటిని తాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆక్టోబర్ 19 న ఈ విషయంలో మిషన్ భగీరథ అధికారులు మండల కేంద్రంలో తాగునీటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మిషన్ భగీరథ నీటినే త్రాగాలన్నారు. వాటిలో విలువైన పోషకాలు ఉన్నాయని చెప్పారు. భగీరథ నీటిలో 200 నుండి 500 వరకు క్యాల్సీయం, 1.2 నుండి 1.5 శాతం ఫ్లోరైడ్, 22 నుండి 50 వరకు మెగ్నీషీయం, 6.5 నుండి 8.5 ఐరన్, క్లోరిన్ ఉంటాయని చెప్పారు. గ్రామాల్లో లభిస్తున్న డబ్బా నీటిలో ఏలాంటి ఉపయోగకర లక్షణాలు లేవని పైగా పలు సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు. ఈ విషయాలపై నీటి శుద్ధి కేంద్రాలు నిర్వహించే నిర్వహకులకు ఏ మేరకు అవగాహన ఉందన్న విషయం తేలాల్సి ఉంది. ఏలాంటి శిక్షణ లేకుండా నిర్వహిస్తున్న నీటి శుద్ధి కేంద్రాలపై సంబంధిత అధికారులు నిఘాఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావాన్ని చూపే ఈ విషయాన్ని వదిలేయకూడదని పరిశీలకులు భావిస్తున్నారు. సంబంధిత అధికారులు విధిగా ఈ కేంద్రాలను సందర్శించి నాణ్యత ప్రమాణాలపై అరాదీయాలని నీటి పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. లేని పక్షంలో అవగాహన లేని వారు సరఫరాచేస్తున్న నీటిని తాగిన ప్రజల అనారోగ్యం భారినపడి ఇబ్బందులకు గురికావాల్సిదుత్థితి వస్తుందని వారు సూచిస్తున్నారు. గ్రామాల్లో చౌకభారు వ్యాపరంగా కొనసాగుతున్న ఈ విధానంతో ప్రజల ఆరోగ్యం పాడుకాకుండా చూడాల్సిన బాధ్యతను సంబంధిత అధికారులదేనని వారు భావిస్తున్నారు. ప్రతి ప్రాణికి ప్రాణప్రదమైనా నీటి విషయంలో ఎప్పటికప్పుడు జాగ్రతలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాలను ఇప్పటి వరకు సంబంధిత అధికారులు ఎవ్వరు సందర్శించి ధఖాలాలు లేవని ఈ విధానం ఈలాగే కొనసాగితే ప్రజల లరోగ్యంతో చలగాటమేనని ప్రయివేట్ నిటి శుద్ధి కేంద్రాలపై అధికాలులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా గ్రామాలకు సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ మంచి నీటి పట్ల ప్రజల్లో భిన్నమైనా అభిప్రాయం ఉంది. ఈ నీటి సరఫరాకు సంబంధించి గ్రామాల్లో పైపులైన్ల లీకేజీలు, ట్యాంకుల పరిశుభ్రత పట్ల మెజారిటీ ప్రజల్లో సదాభిప్రాయం లేదు. ఈ నేపథ్యంలోనే భగీరథ నీటిని తాగడానికి ఇష్టపడటం లేదని పలువురు అభిపాయం వ్యక్తం చేశారు. లీకేజీలు లేకుండా, ఎప్పటికపుప్పుడు శుభ్రం చేయడం లాంటి చర్యలు తీసుకుంటే భగీరథ నీటిని తాగడానికీ ముందుకు వచ్చే అవకాశం ఉందని పలువురుఅన్నారు. అంతే కాకుండా మీషన్ భగీరథ నీటిని స్థానికంగా లభించే నీటిని కలిపి కొన్ని గ్రామల్లో సరఫరా చేయడంతో కూడా తాగడానికి ఇష్టపడటం లేదని తెలుస్తోంది. ఈ విషయంలో అధికారులు ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తే అన్ని విధాలుగా మంచిని చేరూర్చే భగీరథ నీటిని తాగడం అలవరుచుకునే అవకాశం ఉంది. ఆర్‌డబ్లుఎస్ ఏఈఈని వివరణ కోరగా ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న రక్షిత మంచినీటి విషయంలో చర్యలు ఉంటాయని ఏఈఈ అభిషేక్ తెలిపారు. ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాల నుండి సరఫరా చేస్తున్న నీటి విషయంలో జోక్యం చేసుకోమని చెప్పారు. ప్రజలకు రక్షిత మంచినీటిని అంధించే నేపథ్యంలో ప్రభుత్వ ఆదీనంలో ఉన్న మంచినీటి సరఫరా వియంలోనే స్పంధించన్నుట్లు ఆయన స్పష్టం చేశారు.



మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**మర్పల్లి అగస్తు 30 ప్రభాతవార్త** :ఉపాధ్యాయులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలని సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని మండల విధ్యాధికారి అంజయ్య అన్నారు.శనివారం నాడుమండలకేంద్రంలోనిప్రభుత్వపాఠశాలో మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారులు పాఠశాలలను తనిఖీ చేసే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ విధులను సక్రమంగానిర్వహించాలని ఆయన సూచించారు.విధ్యార్థుల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని అన్నారు.పాఠశాలలో సమస్యల ఉంటే ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించివారితీర్చిదిద్దే బాధ్యతఉపాధ్యాయులపై ఉందన్నారు.ఇందులో పలు గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గోన్నారు.



## హిందూ ఉత్సవ సమితికి భారీ విరాళాలు..

### చీఫ్ విఫ్ రూ.3లక్షల1వెయ్యి116, స్థానిక ఎమ్మెల్యే రూ.4లక్షల1వెయ్యి116

**తాండూరు,ఆగస్టు30, ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకల్లో భాగంగా తాండూరులో హిందూ ఉత్సవ సమితికి భారీ ఎత్తున విరాళాలు అందు తున్నా యి. వినాయక చవితి సందర్భంగా తెలంగాణరాష్ట్ర చీఫ్ విఫ్‌పట్నం మహేందర్‌రెడ్డి రూ. 3లక్షల 1వెయ్యి116 విరాళం ప్రకటించారు. శుక్రవారం తాండూరు పట్టణం లోని నివాసంతో మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్సవ సమితి సభ్యులకు అందజేశారు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వినాయక చవితి సందర్భంగా తన వంతుగా రూ. 4లక్షల1వెయ్యి116 విరాళం ప్రకటించారు. శనివారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి విరాళాన్ని హిందూ ఉత్సవ సమితి సభ్యులకు అందజేశారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, కోశాధికారి రొంపల్లి సంతోష్‌కుమార్, అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ, సమితి సభ్యులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వినాయకనిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.



## కొడవలితో వ్యక్తిని పొడిచిన యువకుడు

**దౌల్తాబాద్,ఆగస్టు 30,ప్రభాతవార్త:**పాత కక్షలు మనసులో పెట్టుకొని ఓ వ్యక్తిని కొడవలితో దారుణంగా పొడిచిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో శనివారంరోజు చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గత కొన్ని సంవత్సరాల క్రితం దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన లోడుగు సావిత్రమ్మను అదే గ్రామానికి చెందిన లోడుగు బాబు(37) అతి కిరాతకంగా చంపగా,మృతి చెందిన లోడుగు సావిత్రమ్మ కుమారుడు లోడుగు భీములు(24) శనివారంరోజు సాయంత్రం సూమారు ఐదు గంటల సమయంలో లోడుగు బాబు ఇంటికి వెళ్లి కొడవలితో దారుణంగా పొడిచాడు.ఈ సంఘటనను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు.రక్తపు గాయాలతో పడి ఉన్న లోడుగు బాబును అంబులెన్స్‌లో కోస్గి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడినుండి మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందుతుడు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు.

### గ్రామపంచాయతీల వద్ద ఓటర్ల జాబితాల ప్రదర్శన

**నవాబుపేట ఆగస్టు 30,ప్రభాతవార్త** : మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను ఏర్పాటు చేశామని ఎంపిడివో అనురాధ చెప్పారు. శనివారం మండల కార్యలయంలో ఈ ఆంశంపై ఆయా రాజకీపార్టీల నాలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ వార్డుల వారిగా ఓటర్ల జాబితాలను ఏర్పాటు చేశామని ఓటర్లు వారి పేర్లను పరిశీలించుకోవాలని తెలిపారు.

## ఐక్యత, సామరస్యానికి పండుగలు వేదిక




**కొత్తూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
గణనాథుడి ఆశీస్సులు సమాజానికి శాంతి, సామరస్యాన్ని తీసుకురావాలి కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని భవాని నగర్ కాలనీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో కొత్తూరు మున్సిపల్ ఆరవ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, గణనాథుడి కృపతో ప్రతి ఒక్కరి ఇంట్లో సుఖశాంతులు నెలకొని, ప్రజలు ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనడానికి పండుగలు ఒక వేదికగా నిలుస్తాయని, అందరూ భక్తి, విశ్వాసంతో పాల్గొనడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రజల మధ్య తేడాలు లేకుండా అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడంలో గణపతి పండుగలకు ప్రత్యేకత ఉందని దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. పండుగలు కేవలం ఆచార సంప్రదాయాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజల్లో స్నేహభావం, ఐక్యత పెంపొందించేలా జరగాలి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సురేష్, శ్రీను, శివ కుమార్ గౌడ్, నరసింహ, వినయ్ చారి, ఇమ్రాన్, ఎం హర్ష, శివ సాయి, వి రఘు, హరి కృష్ణ, అఖిలేష్ గౌడ్, మరియు కాలనీవాసుల పాల్గొన్నారు.

## ప్రజల అనుమతి లేకుండా స్మశాన వాటికా?

**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు**

**- మా భూమిని వేరే వారికి ఇస్తే ఊరుకోం**



**కొత్తూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
పంచాయతీకి అవసరమైన ప్రభుత్వ భూమిని మతపరమైన హాల్‌కి ఎలా ఇస్తారు?. ఆగ్రహంతో ఫిర్యాదు చేసిన గ్రామ ప్రజలు, రైతులు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలి కొచ్చర్ల తండా ప్రజల ఆగ్రహం. కొత్తూరు మండలం పరిధిలోని కొడిచెర్ల తండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయబోతున్న క్రిస్టియన్ కమ్యూనిటీ స్మశాన వాటికను తక్షణమే ఆపాలని గ్రామ ప్రజలు రైతులు ఘోరంగా వ్యతిరేకించారు. శనివారం మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి కొచ్చర్ల తండా ప్రజలు రైతులు షాద్నగర్ ఎమ్మెల్యే ఆర్డీవో ఎమ్మార్వో లకు ఫిర్యాదు చేసామని మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలు తెలిపార. గత రెండు మూడు సంవత్సరాలుగా కోడిచెర్ల తండాలోని సర్వేనెంబర్ 198 ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కమ్యూనిటీ హాల్ పేరుతో కేటాయించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ భూమి మా గ్రామ పంచాయతీకి అత్యంత అవసరమైనది. ఇప్పటికీ పంచాయతీకి భవనం లేకపోవడంతో అభివృద్ధి పనుల కోసం ఈ భూమి తప్ప మరొక మార్గం లేదు. గ్రామ ప్రజల అనుమతి లేకుండా ఒక మతానికి సంబంధించిన స్మశాన వాటికను ఎలా ఏర్పాటు చేస్తారు? అని ప్రశ్నించారు.

**అధికారుల చర్యలపై మండిపడిన ప్రజలు**

ఎట్టి పరిస్థితుల్లోనూ మేము కమ్యూనిటీ హాల్ను ఒప్పుకొమ్ము మాకు కోసం పోరాటం చేస్తాం అని హెచ్చరిస్తున్నారు. గ్రామ ప్రజల ఆవేదన విన్న కొత్తూరు ఎమ్మార్వో రవీందర్ రెడ్డి ఆర్డీవో అధికారులతో చర్చించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండా ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## పారిశుధ్య కార్మికులు నిజమైన వీరులు

### మున్సిపల్ చైర్ పర్సన్



**కొత్తూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
పారిశుధ్య కార్మికుల సేవలకు విలువ కట్టలేం పారిశుధ్య కార్మికుల సేవ అమూల్యం మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్. కొత్తూరు పట్టణంలో పారిశుధ్య కార్మికుల కోసం శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికులు చేసే సేవ అమూల్యం, వారి కృషికి ఏ విలువ కట్టలేం. ప్రజల ఆరోగ్యం కాపాడటంలో వారి పాత్ర కీలకం అని అన్నారు. తదుపరి మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి టేబుల్లు, కుర్చీలు, బీరువాలు అందజేసి సిబ్బందిలో స్ఫూర్తి, ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ, మునిసిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు పి.మాధవి గోపాల్ గౌడ్, మాదారం నర్సింహ గౌడ్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, పాత్లవత్ సోమ్లా నాయక్, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష సమావేశం



**కేశంపేట ఆగస్టు 30 ప్రభాతవార్త**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 28వ తేదీన ప్రచురించిన ఓటర్ లిస్టు లో మార్పులు, చేర్పులు, చేసుకునేందుకు కేశంపేట మండల పరిధిలోని అన్ని పార్టీల అధికారులతో శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో కిష్టయ్య తెలిపారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదా, పోలింగ్ స్టేషన్ల, పబ్లికేషన్ వివరాలు వివరిస్తూ సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు . ప్రస్తుతం కేశంపేట మండలంలో 29 గ్రామపంచాయతీలు, 260 వార్డులు, కలిపి 36,967 మంది ఓటర్లు ఉన్నారని అధికారుల వివరాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణలపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తక్షణమే తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఆజం అలీ, మండల ప్రజా ప్రతిని ధులు నరసింహ యాదవ్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, రావుల పెంటయ్య ముదిరాజ్, పవన్ కుమార్ రెడ్డి, మహేష్, శీను, రాధిక, నర్సింలు, శివాజీ, కుమార్, యుగంధర్, ఐలయ్య పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చుడీబజార్‌లో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకునికి ఉత్సవ సమితి సలహాదారులు డాక్టర్ భగవంత్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు నటరాజ్ దావేదార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శంకర్ బాగ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లంబోధరునికి తెలంగాణ ఉద్యమనేత, గోషామహల్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆర్వీ మహేందర్‌కుమార్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.



మణికొండలో మహిమాన్విత లంబోదరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు.



మణికొండ అల్కాపూర్ కాలనీలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ తదితరుల దృశ్యం.



బోయిన్‌పల్లిలో ప్రతిష్టించిన గణపతికి మండపాన్ని సందర్శించిన చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి



బోరబండ బంజారానగర్‌లో వినాయక మండపం పూజల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పీ.విష్ణువర్ధన్‌రెడ్డి.



ఆర్టీసిక్రాస్ రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో స్వామివారికి భస్మార్చన నిర్వహించిన దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పర్చాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




రాంగోపాల్‌పేట పాఠశాలలో టాయ్‌లెట్ క్లీనింగ్ మిషిన్‌ను అందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

**బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పర్చాలని, శిధిల దశలో ఉన్న పాఠశాల భవనాలను పునరుద్దరించాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. శనివారం సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని రాణిగంజ్‌లో జీహెచ్ఎస్ ఆదెయ్య మెమోరియల్, కళాసీగూడా ప్రభుత్వ హైస్కూలు, పార్క్‌లేన్ ప్రాథమిక పాఠశాల, నల్లగుట్ట న్యూ హైస్కూలు, ఆర్ పీ రోడ్డు ఆర్యసమాజ్ స్కూలు, ప్రభుత్వ పాఠశాలలకు కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి టాయ్‌లెట్ క్లీనింగ్ మిషన్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనితీరు మెరుగుకు చర్యలు చేపడుతున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 21నూతన స్కూలు భవనాలను నిర్మాణం చేసామన్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో హైదరాబాద్ నగరంలో కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా నూతన భవనాలను నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్లో సరైన నిధులు కేటాయించాలన్నారు. సమాజంలో విద్య యొక్క విలువ ప్రాముఖ్యత అపారమైనదని కేంద్ర మంత్రి అన్నారు. విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని, జ్ఞానాన్ని పెంచి వారిలో నైపుణ్యాభివృద్ధి చేసి నైతిక విలువలను నేర్పుతుందన్నారు. విద్య పేదరికాన్ని తొలగిస్తుందని, ఆలోచనా సామర్థ్యాలకు పదును పెడుతుందన్నారు. సామాజిక ఆర్థిక సిథతిని పెంచుతుంది. మన పట్ల సమాజంలో సానుకూలమైన మార్పులను తీసుకు వచ్చేందుకు దోహదపడుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పాఠాలు బోధించే శక్తి సామర్థ్యాలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉన్నాయన్నారు. ఈ దేశంలో మహాత్మాగాంధీ, అబ్దుల్ కలాం లాంటి ప్రముఖులు ,మహను భావులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎదిగిన వారేనన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి తరం విద్యార్థులు ఎదగాలని కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు పాఠశాలకు. ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు గొప్ప పేరు తీసుకు రావాలని కోరారు. విద్యాశాఖకు బడ్జెట్ ను కేటాయించాలన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో అనేక మైన ప్రభుత్వ శిధిల పాఠశాలలు ఉన్నాయన్నారు. వాటిలో మౌలిక వసతులు మెరుగు పర్చాలన్నారు. పాఠశాలల్లో మూత్ర శాలలు అసౌకర్యంగా ఉండటం వల్ల కొంత మంది విద్యార్థినులు పాఠశాలలకు రాకుండా చదువు మానివేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అందుకోసం మూత్ర శాలలను శుభ్రం చేసే యంత్రాన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి మౌలిక వసతులు మెరుగు పర్చడంతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేయాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్, చీరె సత్యనారాయణ(శ్రీకాంత్) పాల్గొన్నారు.

## మాలలకు మరో 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి : శ్రీకృష్ణ




సమావేశంలో మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ

**సైఫాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ఎస్సీలను ముక్కలుగా చేసి, ముఖ్యంగా మాలలను అన్ని రంగాలలో చంపే విధంగా ఓపెన్ కేటగిరిలో కూడా లేని రోస్టర్ పాయింట్ విధానాన్ని కొనసాగిస్తూ 26 కులాలకు కేవలం 5 శాతం రిజర్వేషన్‌లు కేటాయించిన ప్రభుత్వం మరో 5 శాతం రిజర్వేషన్‌లను కేటాయించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అగ్రకులాల ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లలో కలపాలని కోరారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాలలు తమ కంటే అడ్వాన్స్‌డ్ అని చెప్పారని, అందువల్ల ఈ అడుక్కునే 5 శాతం రిజర్వేషన్‌లు, రోస్టర్ పాయింట్ల కంటే ఈడబ్ల్యూఎస్‌లోనైనా కలపాలని కోరారు. మైనార్టి ప్రజలకు ఇచ్చే గౌరవం మాలలకు దక్కడం లేదని, ఇందుకు అగ్రకుల పార్టీలలో ఉన్న మాల ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమని, రానున్న ఎన్నికల్లో మాల ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం మాల వాడలకు, బస్తీలకు వస్తే చెప్పులతో దాడి చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు ఓట్లు వేయకుండా మాల యువత వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని, కోరారు. త్వరలో ఒక చైతన్య సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

### సెట్విన్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సత్కారం



పదవీ విరమణ చేసిన లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న సెట్విన్ ఎండి వేణుగోపాలరావు

**చార్మినార్ ఆగస్టు 30 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోస్టులలో పని చేసి పదవీ విరమణ చేస్తున్న వారిని సత్కరించే కార్యక్రమం శనివారం జరిగింది. పురానీ హవేలీలోని సెట్విన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు హాజరై సంస్థ లో పనిచేసి పదవి విరమణ చేస్తున్న అటెండర్ లక్ష్మీనారాయణను సత్కరించారు. ఈ సందర్భంగా ఎండి కె.వేణుగోపాలరావు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు సంస్థకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాథన్, ట్రైనింగ్ ఇంచార్జి నవీన్ కుమార్, ఆసిఫ్ ఆలీ, చంద్రయ్య సంస్థలో పనిచేస్తున్న కోఆర్డినేటర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్**




ప్రసంగిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్

**చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో 20 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని, ఇళ్లు, వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉత్తర తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్ల రూపాయల గ్రాంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి బిఎల్‌పి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం వల్ల అకాల వర్షాలతో కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ తదితర ఉత్తర తెలంగాణ జిల్లాల పరిదిలో దాదాపు 20 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని, ఇళ్లు , వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే 20 వేల కోట్ల రూపాయల గ్రాంట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ దండి వెంకట్ చేశారు. అదేవిధంగా భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ లైన్లు యుద్ధ ప్రాతిపదికన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

## సుబ్బరాయవర్మకు ఈశ్వర పురస్కార ప్రదానం



టీవీ నటులు, రచయిత యు.సుబ్బరాయవర్మకు 'ఈశ్వర పురస్కారాన్ని ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
కిన్నెర ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో సినీ విజ్ఞానవిశారద ఎస్వీ.రామారావు 86వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు చంద్రమౌళీశ్వరరావు-కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం ప్రముఖ రంగస్థల, టీవీ నటులు, రచయిత యు.సుబ్బరాయవర్మకు 'ఈశ్వర పురస్కార-బహుకరణ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కలావేదికలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కోట్ల మనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు హాజరై పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపకుడు చిట్టెన్ రాజు, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, ప్రముఖ సినీ, నాటక రచయిత పి.రాజేంద్రప్రసాద్, ప్రముఖ నాటక రచయిత తులసి బాలకృష్ణ, ప్రముఖ రంగస్థల నటులు డి.రామకోటేశ్వరరావు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు



**అత్తాపూర్ ఆగస్టు30,ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ కంప్ట్రోలర్ (ఆడిట్) గా విధులు నిర్వర్తిస్తున్న ఎం సుజాత, అసిస్టెంట్ కంప్ట్రోలర్ (పెన్షన్) గా విధులు నిర్వర్తిస్తున్న హెచ్ రాజశ్రీ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిరువురిని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు. వీరు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వీరు తమ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విశ్వవిద్యాలయానికి సేవలు అందించారన్నారు. నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని రిజిస్ట్రార్ డాక్టర్ బి.ని.ద్రి విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ జాయింట్ రిజిస్ట్రార్ శివాజీ, విశ్వవిద్యాలయం అధికా రులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సుజాత, రాజశ్రీ ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల వద్ద అన్నదానం



**చిక్కడపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త:**
గాంధీనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిక్కడపల్లి తదితర ప్రాంతాలలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ మెంబర్ ఎ.వినయ్ కుమార్ శనివారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిక్కడపల్లితో పాటు పలు అపార్ట్మెంట్స్, కాలనీలు, బస్తీల్లో గణేష్ మండపం నిర్వాహకుల ఆహ్వానం మేరకు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు, స్థానికులు అన్నప్రసాదాన్ని అందచేసారు.

## రైతుకు ఈజీఎస్ చెక్ అందజేత



**కేశంపేట ఆగస్టు 30 ప్రభాతవార్త**
కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన కటికల హనుమంతుకి ఈజీఎస్ ద్వారా క్వాలిటి షెడ్యూల్ నిర్మాణానికి సాంక్షన్ అయిన 63 వేల విలువైన చెక్కును పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ అబ్బి సుందరయ్య ల చేతుల మీదుగా శనివారం రైతుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఓ రాఘవేందర్, తాండ్ర కృష్ణారెడ్డి, కుమ్మరి శేఖర్, సురమోని శంకర్, కందాడ యాదయ్య, కటికే శేఖర్, ఉత్తర పల్లి శంకర్, గౌతపురం రామ చంద్రయ్య, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి మృతి

**కేశంపేట ఆగస్టు 30 ప్రభాతవార్త**
మద్యానికి బానిసైన వ్యక్తి మృతి చెందిన ఘటన వేముల్ నర్వ గ్రామంలో చోటుచేసుకుంది. కేశంపేట సిఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామంలో శనివారం ఖమ్మం చంద్రయ్య అనే వ్యక్తి చింతకొండపల్లి గ్రామ శివారులో వట్టెల కుమార్ కు చెందిన వ్యవసాయ వరి పొలంలో చనిపోయి ఉన్నాడని, గత పది సంవత్సరాలుగా మద్యానికి బానిసై మద్యం సేవించి ఎక్కడ పడితే అక్కడ ఉండేవాడని చంద్రయ్య మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడు చంద్రయ్య తమ్ముడు ఖమ్మం శీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు.

### కల్లు కాంపౌండ్ సమీపంలో మహిళ అనుమానాస్పద మృతి

**పరిగి ఆగస్టు 30 ప్రభాతవార్త**
వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామంలో పద్మమ్మ అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కల్లు కాంపౌండ్ సమీపంలో ఇండ్ల మధ్య గల ఖాళీ ప్రదేశంలో అర్థ నగ్నంగా అనుమానాస్పదంగా మృతి చెంది పడి ఉన్నది. రోజూమాదిరిగానే శుక్రవారం రాత్రి కల్లు తాగేందుకు వెళ్ళిందని, కల్లు కాంపౌండ్ సమీపంలో పద్మమ్మ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పరిగి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు .. కల్లు కాంపౌండ్ యజమానిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్టు సమాచారం.. గత కొన్ని నెలల క్రితం పద్మమ్మ భర్త నరసింహులు మృతి చెందాడని, కూతురికి పెళ్లి చేసి పంపించిందని తెలుస్తుంది.. ప్రస్తుతం పద్మమ్మ ఒంటరిగానే ఉంటుంది.. పద్మమ్మ మృతి పై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని, పద్మమ్మ మృతి పట్ల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు. కేసు నమోదు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ మోహనకృష్ణ తెలిపారు.

### పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మట్టిలో మాణిక్యాల వలే విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పోటీ పడాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎస్.జి.ఎఫ్.సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, షూ, బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకుఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, బద్రినాథ్‌యాదవ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, నంది కంటిరవి, అరవింద్ యాదవ్, శేఖర్, శ్రీనాథ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాలను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ

**యాకుత్‌పుర, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
గణేష్ ఉత్సవాలు సందర్భంగా డి.జి.నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పాతబస్తీ దక్షిణ మండలం పరిధిలోని వినాయక విగ్రహాల మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా భక్తులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా, ట్రాఫిక్ డిసిపి ఆర్.వెంకటేశ్వర్లు, మీర్‌చౌక్ ఏసిపి శ్యామ్ సుందర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### న్యాయవ్యవస్థ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**చిక్కడపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త:** న్యాయవ్యవస్థ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో న్యాయ వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం జరిగింది. బాలాపూర్ లో ప్రభుత్వ పాఠశాల, ఇందిరా నగర్, కుర్మల్ గూడ , ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, షరీఫ్ నగర్, మల్లాపూర్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల ప్రజలకు న్యాయ పరంగా ఉన్నటువంటి సందేహాలను కళాశాల సిబ్బంది డాక్టర్ పద్మజా, డాక్టర్ శ్రీదేవి, సంతోష్ కుమార్, అంజలీనా, సుగంధిత, నివృత్తి చేశారు.



ఖాళీ బిందెలతో రోడ్డుపై ఆందోళన చేస్తున్న మహిళలు

## తాగునీటి కట కట...రోడ్డెక్కిన మహిళలు

### తక్షణమే సమస్యను పరిష్కరించిన ఎంపిడివో శ్రీనివాస్

**చేర్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామ ప్రజలు వారం రోజులుగా మంచినీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీళ్లతో పాటు గ్రామ పరిధిలో ఉన్నా బావి నీరు అందకపోవడంతో పలుమార్లు ఇన్‌చార్జీ పంచాయతి కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఖాళీబిందెలతో రోడ్డుపై ఆందోళన చేపట్టారు. పంచాయతి కార్యదర్శి గ్రామంలోని సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఏదైన అడిగితే సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. దీంతో శుక్రవారం గ్రామంలోని రోడ్డుపై ఆందోళన చేసి ఎంపిడీవో శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎంపిడీవో తక్షణమే మరమ్మతులు చేయించి మంచి నీటి ఎద్దటిని తీర్చాడు. అలాగే ఇన్‌చార్జీగా కొనసాగుతున్న ప్రస్తుత పంచాయతి కార్యదర్శిని వెంటనే తొలగించి పర్మినెంట్ కార్యదర్శిని నియమించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ యువజన విభాగం మండల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రామచంద్ర పర్శరామ్



పర్శరామ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన రామంచ పర్శరాంను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన నియామకం పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింద శ్రీనివాస్‌గుప్తా, పాక్స్ చైర్మన్ బండి రమేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల శేఖర్‌బాబు, బిగుల్ల మోహన్, తిరుపతి, గజ్జల రాజు, పొట్లపల్లి శివకృష్ణ,లింగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇవ్వలేని పాలకులు రాజీనామా చేయాలి

### అఖిలపక్ష నాయకులు రవీందర్‌గౌడ్, మల్లిఖార్జునరెడ్డి



రైతులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకుల దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రైతులకు కావాల్సిన యూరియా అందించలేని కరీంనగర్ ఎంపి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌తోపాటు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకులు బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఉదయమే రైతులు పొలాల వద్దకు వెళ్లకుండా యూరియా వస్తుందనే ఆశతో వ్యవసాయ సహకార సంఘం దుఖాణాల ముందు చెప్పులు లైన్లో పెట్టి వేచి ఉండగా రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నియోజకవర్గానికి కేంద్ర సహాయ మంత్రితో పాటు రాష్ట్ర మంత్రి ప్రాతినిత్యం వహిస్తున్నా రైతుల బాదలు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, బిఎస్పి నాయకులు ఎనగందుల శంకర్, మేకల వికాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## గణనాథునికి పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20వవార్డు వినాయకనగర్‌లో ఏర్పాటుచేసిన మట్టి గణనాథున్ని శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతిని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించడం అభినందనీయమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే 18వ వార్డులోని వెంకటేశ్వరాలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథునికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, నేతి శ్రీలత సంతోష్, మాజీ వైస్ ఎంపిపి అత్తెల్లి లక్ష్మయ్య, దొంతుల సత్యనారాయణ, ఉప్పల కృష్ణమూర్తి, అల్లాడి శ్రీనివాస్, కాశీనాథ్, అత్తెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి పవన్, మల్యాల వెంకటేశం, మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకట్రావు, బాపురావులను కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఎస్టీ జాబితా నుంచి బంజారా, లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు తెల్లం వెంకటరావు, సోయం బాపురావులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ నుండి వెంటనే బహిష్కరించాలని బంజారా, లంబాడీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటాలకు చెప్పుల దండలువేసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొదట పోరాటాలు చేసింది గిరిజనులే అని మర్చిపోవద్దని, గిరిజన, బంజారాలకు దేశాన్ని పాలించిన చరిత్ర ఉందన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో బంజారాల పోరాట ఫలితంగానే వారిని 1976లో ఎస్టీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమంలో గిరిజన నాయకులు మాలోతు భీలునాయక్, భూక్య శ్రీనివాస్, లక్ష్మణ్‌నాయక్, కిషన్‌నాయక్, కైలు,రాములు, తిరుపతి, సరోజన,మోహన్‌నాయక్, అనీల్ నాయక్, రైనా నాయక్, జవహర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన నాయకులు

# ప్రధాని తల్లిపై రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ముదిరాజ్



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోడీ తల్లిపై పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ మండిపడ్డారు. రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బైరి శంకర్‌ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ తల్లిపై రాహుల్‌గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మోడీ తల్లి పేద కుటుంబంలో జీవితం గడిపినప్పటికీ పిల్లలను మాత్రం విలువలతో పెంచారని పేర్కొన్నారు. మోడీ తల్లి నేర్పిన విలువలు, న్యాయబద్దమైన జీవన విధానంతోనే ప్రధాని స్థాయికి ఎదగగలిగారని తెలిపారు. ఆదర్శనీయమైన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజలు సహించరని వెంటనే రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ దేశ సంస్కృతిని నాశనం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం, కెమ్మసారం సంతోష్‌కుమార్, బొడ్డు సునీల్, పిట్ల నరేష్, చెంది సత్యనారాయణ, గందె సంతోష్, బోగి శ్రీనివాస్, కనకరాజు, పవన్, ఎల్లాగౌడ్, శ్రీకాంత్, మహేందర్‌రావు, యాదగిరి పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన పోలీసులను సన్మానించిన సిపి అనురాధ

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

### -జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ

**గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తున్న వారు పదవీ విరమణ పొందగా వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న యాదగిరిరెడ్డి, సిఎస్‌బి ఏఎస్‌ఐ హన్మంతరెడ్డి, గజ్వేల్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావులు పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం వారికి రిటైర్మెంట్ బెన్ఫిట్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి

**నారాయణఖేడ్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** జిల్లావ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ కాలేజ్ హాస్టల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏడు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. పూటగడవని స్థితిలో కార్మికులు పనిచేస్తుంటే వారి కనీస వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని, వారికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు, రక్షణ కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గుర్తింపు కార్డులు సిబ్బంది యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## యూరియా కష్టాలు... పొద్దంతా పడిగాపులు



చిన్నశంకరంపేటలో యూరియా కోసం క్యూలైన్లో నిల్చోన్న రైతులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కురుస్తున్న భారీ వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు యూరియా బస్తాలు పరీక్షలు పెడుతున్నాయి. సహకార సంఘాల్లో రైతులకు సరిపోయేన్ని బస్తాలు ఇవ్వకపోవడంతో పొద్దంతా సాగు పనులు వదులుకొని సహకార సంఘాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. చివరికి యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఊరిలో యూరియా దొరుకుతుందో అని తెలువగానే రైతులు పరుగున అక్కడికి చేరుకొని క్యూలైన్లో నిల్చోంటున్నారు. చిన్నశంకరంపేటలోని అగ్రో రైతు సేవా కేంద్రానికి యూరియా నిలువలు వచ్చాయని తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున మెదక్-చేగుంట రహదారిపై క్యూ కట్టారు. పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా అందించారు.

## పాఠశాలలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమి పూజ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధి సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 2003-04 పదవ సంవత్సరం పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సరస్వతి, గౌతమ బుద్దుని విగ్రహ ఏర్పాటుకు శనివారం భూమి పూజ నిర్వహించారు. పాఠశాలకు తమవంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిద్దిరాములు, అక్బర్, కృష్ణలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, పవన్ కుమార్, నాగరాజ్ పాల్గొన్నారు.



సూరారంలో జడ్పీ పాఠశాలలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న దృశ్యం



సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**కోహెడ, ఆగస్టు 30,ప్రభాతవార్త :** మున్నూరుకాపులు ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్ అన్నారు. మండల పరిధిలోని శనిగరంలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వాన్ని కర్ర శ్రీహరి పటేల్‌కి అందించి మున్నూరుకాపు సభ్యత్వాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా కాపులను చైతన్యం పరచాలన్నారు. మారుమూల గ్రామాలలోనూ మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి ముందుకు సాగాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్ పటేల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ పటేల్, చేకూరి తిరుపతిపటేల్ పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకుంటాం : డిఎల్‌పివో



అంబాజీపేట పంచాయతీకార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీవో

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** వర్షాలు కురిసి నష్టపోయిన రైతులను, ఇండ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తామని డీఎల్పీవో సురేష్ బాబు తెలిపారు. శనివారం మండల పరిధి అంబాజీపేటలోని పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఉన్న వారు ఆదివారం లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తుది జాబితాను సెప్టెంబరు 2న ప్రచురిస్తామన్నారు. గ్రామంలో పారిశుద్యం లోపించకుండా చూసుకోవాలని, మురికి కాలువను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చట్టాలపై అవగాహన అవసరం : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తహసీల్దార్ మాలతి, ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధి చందాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఒకరికి ఒకరు కలిసికట్టుగా ఉంటూ జీవనం సాగించాలని, గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను పట్టించుకోవద్దన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్‌కుమార్, గ్రామ ప్రత్యేకాధికారి ఏలియ, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.



చందాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న అధికారులు

# ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధంచేసే ప్రయత్నం చేస్తున్న బిజెపి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త** ప్రధాని మోడీకి కాంగ్రెస్‌అగ్రనాయకుడు రాహుల్ గాంధీ క్షమాపణచెప్పాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీహార్ రాష్ట్రంలో ఓటర్ అధికార్‌యాత్రలో ప్రధాని మోడీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఎదుటే దూషణలు చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బిజెపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా పేద కుటుంబానికి చెందిన తల్లి కుమారుడు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ నాయకులు చూస్తూ జీర్ణించుకోలేకపోతున్నారన్నారని మండిపడ్డారు. రాజకీయంలో విమర్శలు, ప్రతివిమర్శలు ఉండాలి తప్ప ఇలా తల్లిదండ్రులపై దూషణలు చేయడం దారుణమన్నారు. దేశంలో అత్యుతన్నత స్థాయిలో ఉన్న ప్రధానిపై అమర్యాదగా మాట్లాడడం అంటే వారి తల్లిని వారే విమర్శించుకున్నట్లు అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీ జరిగిందని నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు గెలిచింది కూడా ఓట్లు చోరీ చేసేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, సీనియర్ నాయకులు నాగార్జున్, దీపిక, రాంప్రసాద్, రాజేందర్‌చారీ, సాయిరాం, లక్ష్మయ్య, బానోతు అనిల్ నాయక్, రైనానాయక్, దేవేందర్‌రెడ్డి, సమ్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## పోలీసు ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

**బెజ్జంకి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** జిల్లా కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీసు యాక్టు అమలులో ఉన్నందున పోలీసు అధికారుల అనుమతులు లేకుండా సభలు సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదని ఎవరైనా ఆంక్షలు ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.సౌజన్య అన్నారు. ప్రజల రక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు, ప్రజా సంఘాలు సహకరించాలన్నారు.

## ధూళిమిట్ట ఉన్నత పాఠశాలలో బోధనోపకరణాల మేళ

**ధూళిమిట్ట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** విద్యార్థులకు సులభతర బోధన చేయడంతో బోధనోపకణాలు ఎంతగానో దోహదం చేస్తాయని మండల విద్యాధికారి మీనాంజనేయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, మద్దూరు మండల ఎంఈవో వరదరాజులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనోపకరణాల మేళను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగు రంగులతో అట్టముక్కలతో బోధనను సులువు చేసేందుకు విద్యార్థులకు అభ్యాసనం పట్ల ఆసక్తిని పెంచేందుకు వివిధరకాల టిఎల్ఎంలను తయారుచేసి బోధించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మంచిదన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేఖ, జాలపల్లి ప్రధానోపాధ్యాయులు హేమచంద్ర, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపాదికన కామర్స్ సబ్జెక్టు బోధించుటకు అధ్యాపకుడి నియామకానికి అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో అర్హులైన అభ్యర్థులు కనీసం 55శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి నెట్, సెట్, పిహెచ్‌డిలలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని నెట్, సెట్, పిహెచ్‌డిలు చేయని అభ్యర్థులకు డిగ్రీలో విద్యాబోధన అనుభవం ఉండేవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబరు 1వ తేదీన 10 గంటల వరకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూ, డెమోకు ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం...

**చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో ఇటీవల తండ్రి రాజిరెడ్డి, కొడుకు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే.సిద్దిపేట ప్రశాంత్‌నగర్‌కు చెందిన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరుడి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శనివారం బాధిత కటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాల్‌రెడ్డి, మారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, రాజలింగారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి కిరణ్‌రెడ్డి, రాజిరెడ్డి, చంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే సర్కారు లక్ష్యం : ఎంపిడివో



కూరగాయల మొక్కలను నాటుతున్న దృశ్యం

**చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిడివో జనార్దన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిసి హాస్టల్, ఎస్సీ హాస్టల్ ఆవరణలో మునగా, కరివేపాకు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడడం ఎంత ముఖ్యమో సంరక్షించడం అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపివో సోమిరెడ్డి, ఈజీఎస్ ఈసీ రమేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : వనజ



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దిశా కమిటీ సభ్యురాలు వనజ

**చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామంచ దాసరివాడలో శనివారం దిశా కమిటీ సభ్యురాలు తిప్పని వనజ, బిజెపి మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు పరశురాములు, భాస్కర్, రమేష్ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. దాసరివాడలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్, మంచినీటి సమస్యతో పాటు ఆర్టీసి బస్సు అపడం లేదని దిశా కమిటీ సభ్యురాలు వనజ దృష్టికి తీసుకువచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## విఘ్నేశుడికి విశేష పూజలు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** వినాయక నవరాత్రులలో భాగంగా మండల వ్యాప్తంగా బొజ్జ గణపయ్యకు భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. మండల సముదాయాల ముందు గల జర్నలిస్టు కాలనిలో రాఘవేంద్ర యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మాజీ పట్టణ సర్పంచి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండలపరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతాంజలి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిక్కుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు పార్టీలకు అతీతంగా గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు కట్టించలేదని డబుల్ బెడ్ రూంల పేరిట నాటకం ఆడిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ప్రజాపాలనకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అజ్జు యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాలిపల్లి నర్సయ్య, గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, గాలిపల్లి అనిల్, కొండం ఇంద్రసేనారెడ్డి, రాగి నాగరాజు, ఆగారెడ్డి, భూమిరెడ్డి పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోస్తున్న దృశ్యం

## 40వ వసంతంలోకి అశోక్‌నగర్ విఘ్నేశ్వరుడు
**-నిత్యం ఓ అవతారంలో భక్తులకు దర్శనం**

**రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
రామచంద్రాపురంలోని అశోక్‌నగర్‌లోని శ్రీవరసిద్ధివినాయక దేవాలయంలో గణేష్‌నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది 40వ వసంతంలోకి చేరుకున్నాయి. 40వ వసంతోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. నవరాత్రి మూడవ రోజులో భాగంగా శనివారం స్వామివారిని శ్రీమహావిష్ణువు దశావతారంలో ఒకటైన వహారావతారం రూపంలో అలంక రించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

## జ్యోతి విద్యాలయంలో నేషనల్ గ్రూప్‌సాంగ్ పోటీలు
**-ప్రతిభచాటిన వారికి బహుమతులు అందచేసిన కార్పొరేటర్**



బహుమతులు అందచేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని భెల్ టౌన్‌షిప్‌లోని జ్యోతి విద్యాలయం హైస్కూల్‌లో శనివారం భారతివికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నేషనల్ గ్రూప్ సాంగ్ పోటీలను నిర్వహించారు. సాంగ్ పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి బహుమతులను అందచేశారు.

**-విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కార్పొరేటర్ సింధూ...**
భారతీనగర్ డివిజన్‌లోని ఆయాకాలనీల్లో (ఎల్‌ఐజి కమ్యూనిటీ హాల్, నాగరాజు, ఎల్‌ఐజి విద్యుత్‌నగర్, ఓల్డ్ ఎంఐజి కాలనీ, ఎల్లమ్మ గుడి, సంకల్ప గ్రౌండ్, నేతాజీ హాల్, వివేకానంద గ్రౌండ్, సొసైటీ వర్కర్స్ ఏరియాల్లో) నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిష్ఠించుకున్న ఏకదంతులను కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ క్రీడాభారతి అధ్యక్షులు సతీష్‌గౌడ్, వ్యాపారవేత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శనైశ్చరుడికి న్యాయమూర్తి తైలాభిషేకం

**ఝరాసంగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామ శివారులోని సప్తగిరి శనిఘాట్‌లో కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న శనైశ్చరుడిని శనివారం జహీరాబాద్ కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి కవితాదేవి దర్శించుకుని స్వామి వారికి నల్లవస్త్రంకప్పి తైలాభిషేకంచేశారు. ఆలయానికిచేరుకున్న న్యాయ మూర్తిని ఆలయ నిర్వాహకులు సాదరంగా స్వాగతంపలికి శాలువాతో సత్కరించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా సహకరించాలి
**-రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక అధికారి**


నాయకులతో సమావేశం అయిన మండల ప్రత్యేక అధికారి రఘుబాబు

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
రానున్న స్థానికసంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా ఆయా రాజకీయపార్టీల నాయకులు తమవంతు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి రఘుబాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాపై ఆయా రాజకీయ పార్టీల నాయకులతో మండల ప్రత్యేక అధికారి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి రఘుబాబు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారంలేకుండా నాయకులు తమవంతు కృషిసల్పాలన్నారు. కార్య క్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్, ఆయా పార్టీల నాయకులు రాఘవాచారి జోషి, గంపల సిద్దారెడ్డి, సాయిలు, మోహన్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, సిహెచ్ సతీష్, అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి
**-తహసీల్దార్ విష్ణుసాగర్**


పుల్‌కుర్తిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ విష్ణుసాగర్ అన్నారు. శనివారం మండలపరిధిలోని పుల్‌కుర్తిలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ విష్ణుసాగర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనన్నారు. ఒకరు చేసే పనులకు మరొకరు సహకరించుకుంటూ పోతే సమాజం అభివృద్ధిచెందడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మైనుద్దీన్, పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సహకరించాలి
**-ఎంపిడిఓ మహేశ్వరరావు**



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ

**నాగల్‌గిద్ద, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
రానున్న స్థానికసంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా తమవంతు సహకరించాలని ఆయా రాజకీయపార్టీ నాయకులు ఎంపిడిఓ మహేశ్వరరావు సూచించారు. శనివారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయారాజకీయపార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ఆయాపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణ మనందరి బాధ్యత
**-చిన్నారుల సంరక్షణ కొరకే పిఓసిఎస్ఓ చట్టం**
**-జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలితకుమారి**



సమావేశంలో పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలితకుమారి

**నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
బాలల రక్షణ మనందరి బాధ్యత అని, చిన్నారుల సంరక్షణకొరకే పిఓసిఎస్ఓ చట్టం 2012లో అమలు చేశారని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి అన్నారు. జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ డివిజన్‌లోని నిజాంపేట్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం బేటీ బచావో – బేటీ పడావో అవగాహన కార్యక్రమం, జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించగా, విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా నషాముక్తభారత్ ప్రతిజ్ఞ చేయడంతోపాటు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భముగా జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పిఓసిఎస్ఓ చట్టం 2012 గురించి అవగాహన పెంపొందించుకోవాలని, అధికారులు సూచించారు. బాలికలసంరక్షణ, విద్యా ప్రాముఖ్యత, పోక్సో చట్టం గురించి వివరించారు. మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను కొనియాడారు. విద్యార్థులు క్రీడలలో రాణించేలా క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించి ఆరోగ్యాన్ని కాపాడుతాయని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ వంటి మహా క్రీడాకారుల జీవితాలనుంచి ప్రేరణపొందాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం ఆయన ప్రత్యేకశ్రద్ధతో హాకీలో గోల్డ్‌మెడల్ సాధించారని గుర్తుచేశారు. శ్రద్ధ, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. షీటీమ్ అవసరాన్ని వివరించి, యువత డ్రగ్స్‌బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, వ్యాపారం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, మహిళా సాధికారత కేంద్ర సమన్వయకర్త పల్లవి, ప్రాజెక్టు సిడిపిఓ సుజాత, ఎసిడిపిఓ సుశీల, మండల డిప్యూటీ తహసీల్దార్, ఎంపిడివో, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షం...అతలాకుతలం..
**-పంటలు నీటమునిగి పాడైపోయిన పరిస్థితి**
**..రైతులకు తీవ్ర నష్టం పంట నష్టపరిహారం కోసం ఎదురుచూపు**


నష్టపోయిన వరిపంట దృశ్యం

**నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన అకాలవర్షాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. భారీవర్షాల కారణంగా పొలాలు నీటమునిగిపోయి, కష్టార్జితధనంతో వేసుకున్న పంటలు దెబ్బతిన్నాయి. మండలపరిధిలో పంచగామ, పైడిపల్లి, రుద్రారం, సత్యగాజగన్నాథ్‌పూర్‌తోపాటు అనేకగ్రామాల్లో అకాలవర్షంతో పంటలు తీవ్రనష్టంచెందాయి. ఈసందర్భంగా వివిధగ్రామాల్లో ప్రభాతవార్త పలకరించగా రైతు వల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒకే పంటపైనే జీవనం ఆధారపడి ఉంది. కాని వర్షాలు ముంచెత్తడంతో పత్తి, కందులు, పెసర్లు నాశనం అయ్యాయి. ఇప్పుడు అప్పులు ఎలాతీర్చుకోవాలో తెలియడం లేదు. ప్రభుత్వం వెంటనే సహాయంచేయాలి అని కన్నీటి పర్యంతం అయ్యారు. మండలంలో పత్తి, కందులు, పెసర్లు ప్రధానంగా పండించే పంటలు. అయితే అధికవర్షాల కారణంగా ఎక్కువశాతం పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాన్ని వేడుకుంటున్న రైతులు ప్రస్తుతం తమ పంట నష్టాన్ని అధికార యంత్రాంగం అంచనా వేసి, తక్షణం నష్టపరిహారం అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మండలంలోని సమస్యలను పరిష్కరించాలి
**-తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి**


తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**సిర్గాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ శనివారం బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌పాటిల్ ఆధ్వర్యంలో పార్టీనాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌పాటిల్ మాట్లాడుతూ గత 5 రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన భారీవర్షాలకు గ్రామాల్లోని రోడ్లు తెగిపోయాయని, మురుగు కాల్వలు చెత్తతో నిండుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. గిరిజన తండాలకు వెళ్లే వాగులపై వంతెనలు లేక ప్రయాణం ప్రమాదకంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. భారీవర్షాలకు నీటిపాలైన పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వినతి చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్, మాజీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు యాదగిరి నాయకులు అంబదాస్, విఠల్‌సాగర్, పంరి, బలిరాం, గోపాల్‌రెడ్డి, అశోక్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలకుర్తిలో పౌరహక్కులపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**టేక్మాల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని టేక్మాల్ గిర్దావరి (ఆర్ఐ) సాయిశ్రీకాంత్, టేక్మాల్ యస్ఐ రాజేష్‌లు అన్నారు. మండల పరిధిలోని ఎలకుర్తి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగంకలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరిపంటలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలి
**-టేక్మాల్ వ్యవసాయాధికారి రాంప్రసాద్**


అచ్చన్నపల్లిలో వరిపంటను పరిశీలిస్తున్న దృశ్యం

**టేక్మాల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
టేక్మాల్ మండలంలోని అచ్చన్నపల్లి గ్రామంలో వరిపంటను శనివారం వ్యవసాయాధికారి రాంప్రసాద్ పరిశీలించి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున వరిపంటల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న అధికవర్షాల కారణంగా పంట పొలాలో అధిక నీరు చేరడం ద్వారా వేర్లు నలుపు రంగులోకి మారి కుళ్ళిపోయి పంట ఎరుపురంగులోకి మారుతుంది. కావున పంటలలో నీరు నిలవకుండా జాగ్రత పడాలన్నారు. పంటల్లో అధిక దిగుబడులు రావాలంటే రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని, వ్యవసాయాధికారుల సూచనలతో మందులను వాడాలన్నారు. రైతులు పంట నష్టంజరగకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు.

## భక్తుల పూజలందుకుంటున్న వినాయకుడు

**ఝరాసంగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొలువుదీరి భక్తులతో లంబోదరుడు నిత్యపూజలందుకుంటున్నాడు. మండపాల వద్ద భక్తిపాటలు ఆలపిస్తుండటంతో గ్రామం విఘ్నేశ్వరుడి పాటలతో మారుమ్రోగుతున్నాయి. మండలకేంద్రమైన ఝరాసంగంలో గణపతి మండపాలకు చేరుకుని వినాయకుడిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో దాత ఉమేష్, వైద్య బాల గణేశ్ కమిటీ సభ్యులు వరుణ్, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్‌లో మరుగుదొడ్డి తాళం తొలగింపు
**-బిల్లు చెల్లింపుకు కలెక్టర్ జి.ప్రావీణ్య చొరవ**


చౌటకూరు జడ్పిహెచ్ఎస్‌లో మరుగుదొడ్డికి తాళం తొలగిస్తున్న దృశ్యం

**చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడేళ్ల క్రితం నిర్మించిన మరుగుదొడ్డికి వేసిన తాళం శనివారం తొలగించారు. 2022లో గ్రామ సర్పంచ్ కొల్కూరి వీరమణి మొగులయ్య ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 12 లక్షల రూపాయలతో మూత్ర శాలలు, మరగుదొడ్లను నిర్మించారు. చేపట్టిన పనులకు అధికారులు కేవలం 5 లక్షల రూపాయలు చెల్లించి చేతులు దులుపుకోవడంతో ఆగ్రహించిన సర్పంచ్ నిర్మించిన మరుగుదొడ్డి, మూత్ర శాలలను వినియోగించుకోకుండా తాళం వేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.ప్రావీణ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయగా మరుగుదొడ్డికి తాళం వేసిన విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. వడ్డీకి అప్పులుచేసి మరుగుదొడ్డిని, మూత్రశాలలను నిర్మించానని, బిల్లులు అందక అవస్థలు పడుతున్నట్లు మాజీ సర్పంచ్ వీరమణి మొగులయ్య కలెక్టర్‌తో మొరపెట్టుకోవడంతో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ శంకర్, పిఆర్ ఎఈఈ శశికుమార్‌లను ఆదేశించడంతో మరుగుదొడ్డికి వేసిన తాళం తీసేందుకు మాజీ సర్పంచ్ సమ్మతించారు. మరుగుదొడ్డిని వినియోగంలోకి తెచ్చిన కలెక్టర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా 161వ జాతీయ రహదారిపై హైమాస్ లైట్లను ఏర్పాటు చేసేందుకు ఎంపిడిఓ శంకర్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, కారోబార్ జాఫర్‌లు శనివారం స్థలాన్ని పరిశీలించారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
**-మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్**

**మునిపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి జరిగిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. శనివారం మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి శివారులో ఏర్పాటు చేసన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మంజూరుచేసిన పనులకు కొత్త జిఓలతో ఎస్టిమేషన్ తయారుచేసి పనులను ప్రారంభిస్తున్నారన్నారు. గ్రామాలలో కరెంటు సక్రమంగా వుండటంలేదని, రైతుబంధు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయలే దన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ ప్రధానకార్యదర్శి మంతూరి శశికుమార్, మాజీ ఎంపిపి చంద్రయ్య, గడ్డం బాస్కర్, శివశంకర్, శ్రీనివాస్, కర్చల రమేష్, ఎడ్ల శంకర్, వెంకటేశం, మౌలానా, శేఖర్ తదితరులు వున్నారు.

## ఓటర్ జాబితాపై సమీక్ష
**-ఎంపిడివో ఉమాదేవి**


ఓటర్ జాబితాపై పార్టీల నాయకులు సమావేశమైన దృశ్యం

**గుమ్మడిదల, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఉమాదేవి నిర్వహించిన ఓటర్‌జాబితా సమీక్షపై వివిధపార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలలోని ఓటర్‌జాబితాను వారిముందు ఉంచగా గ్రామాల వారీగా ఓటర్ జాబితా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఓటరు జాబితాను ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయంలో ప్రజల సందర్శన నిమిత్తం శనివారం మూడోవరోజుకు చేరుకోగా ఎంపిడివో కార్యాలయంలో వివిధ పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. వారి అభ్యంతరాలను ఎంపిడివో ఉమాదేవి స్వీకరించారు. గుమ్మడిదల మండలంలో 9036 వేల ఓట్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామాలవారీగా అనంతరం 874, కానుకుంట 2923, కొత్తపల్లి 1092, మంబాపూర్ 746, నాగిరెడ్డిగూడెం 401, నల్లవల్లి 1688, రాంరెడ్డిబావి 409, వీరారెడ్డిపల్లి 903, ఓటర్‌లిస్ట్ ఉన్నట్టు అలాగే ఐదు ఎంపిటిసిస్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, బిజెపి కార్యవర్గ సభ్యుడు పలుగు గోవర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్, నరసింహారెడ్డి, ప్రభాకర్, మాజీ ఎంపిటిసి గోవర్ధన్‌గౌడ్, మండల ప్రజాపరిషత్ సిబ్బంది ఈవో పిఆర్‌డి దయాకర్, సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

## మాజీమంత్రిని కలిసిన గౌడసంఘం నాయకులు


మాజీమంత్రి చంద్రశేఖర్‌ను కలిసిన గౌడసంఘం నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వినతిచేస్తూ గౌడసంఘం నాయకులు శనివారం మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, గౌడసంఘం అధ్యక్షులు మాణిక్ ప్రభుగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు మురళికృష్ణగౌడ్, విఠల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రంగయ్యగౌడ్, లక్ష్మయ్య, వాసుగౌడ్, మధుశేఖర్‌గౌడ్, రాజుగౌడ్, అశోక్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నందుగౌడ్, కంది శ్రీనివాస్‌గౌడ్, బక్కయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను ఒకే బూత్‌లో చేర్చండి


రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ శంకర్

**పుల్‌కల్/చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీలో ఒకేకుటుంబానికి చెందిన ఓటర్లను వేరువేరు బూత్‌లలో కాకుండా ఒకేబూత్‌లో ఓటేసేలా చూడాలని పుల్‌కల్, చౌటకూరు మండలాల ఎంపిడిఓలు ఆనందమేరి, కె.శంకర్‌లకు ఆయా రాజకీయపార్టీల నాయకులు సూచించారు. శనివారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ముసాయిదా ఓటర్‌జాబితపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఓటర్‌జాబితాలో మృతిచెందిన వారిపేర్లు ఉంటే తొలగించాలని, కొందరికి రెండేసిపేర్లు నమోదయి ఉన్నవాటిని తొలగించాలన్నారు. ఓటర్లను తొలగించే హక్కు తమకు లేదని, మార్పులు, చేర్పుల సమయంలో తొలగించేందుకు అవకాశం ఉంటుందని ఎంపిడిఓలు ఆనందమేరీ, శంకర్ నాయకులకుసూచించారు. గ్రామస్థాయిలో చేర్పులు చేసే అవకాశం బిఎల్ఓలకు ఉంటుందని, అందుకు బిఎల్‌లోను సంప్రతించాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, చౌకంపల్లి శివకుమార్, బిజెపి అధ్యక్షులు నీరుడి ప్రవీణ్‌కుమార్‌ముదిరాజ్, అమ్మల నవీన్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఓటర్‌లిస్టులో తప్పులను సరిచేయండి


మునిపల్లిలో అఖిలపక్షం సమావేశంలో పాల్గొన్న నాయకులు

**మునిపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
మునిపల్లి ఎంపిడివో కార్యాలయంలో గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్‌బూత్ ఏర్పాట్లపై శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఓటర్‌లిస్టులలో ఉన్నతప్పులను సరిచేయాలని, ఒకకుటుంబం ఓట్లు ఒకే వార్డులో ఉండేవిధంగా వుండాలని సిపిఎం నాయకులు రమేష్‌గౌడ్ సూచించారు. ఇళ్ల వరుసక్రమంలో వార్డులు తయారుచేయాలని, డబుల్ ఓట్లను, మరణించిన ఓటర్లను తొలగించి సరిచేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో కరెంటుసౌకర్యం ఉండేవిధంగా, వికలాంగులను వీల్‌చైర్‌పైన తీసుకెళ్లేవిధంగాచూడాలని అఖిలపక్షంనాయకులు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్‌నాయకులు మంతూరి శశికుమార్, భాస్కర్, బిజెపి నాయకులు ఉపేందర్, ఎంపిడిఓ హరినందన్‌రావు పాల్గొన్నారు.